# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** 2016, జనవరి 8న ఏ దేశానికి చెందిన జీవవిజ్ఞాన శాస్త్రవేత్తలు కృత్రిమ కాలేయాన్ని అభివృద్ధి చేశారు?

1) జపాన్ 2) అమెరికా 3) జర్మనీ 4) చైనా

**2.** భారత ఉపరాష్ట్రపతిని ఏ దేశ ఉపాధ్యక్షుడితో పోలుస్తారు?

1) ఇంగ్లండ్ 2) అమెరికా 3) జర్మనీ 4) కెనడా

**3.** జమ్మూకాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి ఏ ప్రకరణ ద్వారా కల్పించారు?

1) 371(డి) 2) 371(బి) 3) 370 4) 371(సి)

**4.** రాజీవ్ ఖేల్‌రత్న అవార్డును ఎప్పటి నుంచి ప్రదానం చేస్తున్నారు?

1) 1990 2) 1996 3) 1992 4) 1994

**5.** ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం (ఇంటర్‌నేషనల్ డే ఫర్ బయోలాజికల్ డైవర్సిటీ)ను ఏ రోజున నిర్వహిస్తారు?

1) ఫిబ్రవరి 22 2) మార్చి 22 3) ఏప్రిల్ 22 4) మే 22

**6.** 2016, ఫిబ్రవరిలో మేకిన్ ఇండియా వారోత్సవాలు ఏ నగరంలో జరిగాయి?

1) బెంగళూరు 2) పుణె 3) లఖ్‌నవూ 4) ముంబయి

**7.** గుండెలోని కవాటాలను సరిచేయడానికి చేసే సర్జరీ-

1) ఓపెన్ హార్ట్ సర్జరీ 2) బైపాస్ సర్జరీ 3) యాంజియోప్లాస్ట్ 4) బారియాట్రిక్స్

**8.** 'బ్రేక్ బోన్ ఫీవర్' అని కిందివాటిలో దేన్ని పిలుస్తారు?

1) గన్యా 2) డెంగీ 3) మలేరియా 4) హెపటైటిస్

**9.** గుడ్డు తెల్లసొనలో ఉండే ప్రొటీన్ పేరు-

1) గ్లోబిన్ 2) కెరోటిన్ 3) ఆల్బుమిన్ 4) ఫైబ్రోయిన్

**10.** కేంద్ర ప్రభుత్వం గురుత్వాకర్షణ వికిరణాల ఉనికి, విస్తరణకు LIGO India Project ను ప్రారంభించింది. LIGO అంటే ఏమిటి?

1) Laser Inter Ferometer Gravitational Wave Observatory

2) Laser Inter Fertiliser Gravitational Wave Observatory

3) Laser International Gravitational Observatory

4) Lico International Gravitational Observatory

**11.** భారతదేశ నావిగేషన్ వ్యవస్థ పేరు ఏమిటి?

1) జీపీఎస్ 2) గెలీలియో 3) GLOMSS 4) గగన్

**12.** కిందివాటిలో కార్బన్ నెగెటివ్ దేశమేది?

1) బ్రెజిల్ 2) భూటాన్ 3) అర్జెంటీనా 4) కెనడా

**13.** భారత్, పాకిస్థాన్ మధ్య సింధూనది జలాల ఒప్పందం ఎప్పుడు జరిగింది?

1) 1960 2) 1962 3) 1965 4) 1971

**14.** భూప్రాదేశిక సమాచార నియంత్రణ బిల్లు – 2016 ప్రకారం దేశ పటాన్ని తప్పుగా చిత్రీకరిస్తే ఎంత జరిమానా విధిస్తారు (రూపాయల్లో)?

1) లక్ష 2) మిలియన్ 3) కోటి 4) బిలియన్ (100 కోట్లు)

**15.** ఆంధ్రప్రదేశ్‌లో భూకంపం రావడానికి అవకాశం ఎక్కువగా ఉన్న ప్రాంతం-

1) విశాఖపట్నం 2) ఒంగోలు 3) చిత్తూరు 4) విజయవాడ

**16.** గాజుపై అక్షరాలు రాయడానికి కిందివాటిలో దేన్ని ఉపయోగిస్తారు?

1) ఎసిటలీన్ 2) హైడ్రోక్లోరిక్ ఆమ్లం 3) గ్లిజరిన్ 4) ఎసిటిక్ ఎన్‌హైడ్రేడ్

**17.** కిందివాటిలో ఏ శిలీంధ్రం వల్ల చుండ్రు వ్యాపిస్తుంది?

1) కాండిడా ఆల్బికన్స్ 2) టినియా పెడెస్ 3) ట్రైకోఫైటాన్ 4) ఆస్పెర్జిల్లస్ ఫ్యూమిగేటస్

**18.** భారత కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రతి మొబైల్‌లో GPS వ్యవస్థ, "PANIC" బటన్ ఎప్పటి నుంచి కచ్చితంగా ఉండాలని నిర్దేశించింది?

1) 2016, నవంబరు 1 2) 2016, డిసెంబరు 1

3) 2017, జనవరి 1 4) 2017, ఫిబ్రవరి 1

**19.** కొత్త మోటార్ సైకిల్ 'v'ని 'బజాజ్ ఆటో' సంస్థ ఆవిష్కరించింది. భారత తొలియుద్ధ విమానం తయారీలో ఉపయోగించిన లోహాన్ని ఈ మోటార్ సైకిల్ తయారీలో వినియోగించారు. భారత తొలి యుద్ధ విమానం ఏది?

1) తేజస్ 2) లక్ష్య 3) విక్రాంత్ 4) మహంత్

**20.** 2016, ఫిబ్రవరి నాటికి మొబైల్ అప్లికేషన్ "Whatsapp" వినియెగదారుల సంఖ్య ప్రపంచవ్యాప్తంగా ఎంతకు చేరింది?

1) 50 కోట్లు 2) 100 కోట్లు 3) 150 కోట్లు 4) 200 కోట్లు

**21.** ప్రపంచంలో మొదటి హీలియం స్కానింగ్ మైక్రోస్కోప్‌ను కనుక్కున్న శాస్త్రవేత్తలు ఏ దేశానికి చెందినవారు?

1) పాకిస్థాన్ 2) ఇంగ్లండ్ 3) ఆస్ట్రేలియా 4) ఇరాన్

**22.** 2016, మే 13, 14 తేదీల్లో శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన భారత్‌లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయన బౌద్ధ స్తూపాన్ని సందర్శించారు. అక్కడ ఎవరి విగ్రహాన్ని ఆవిష్కరించారు?

1) భావవివేకుడు 2) బుధపాలితుడు 3) బుధఘోషుడు 4) ధర్మపాలుడు

**23.** దేశంలో అత్యంత అరుదైన బ్రహ్మదేవాలయం గుంటూరు జిల్లాలోని ఏ ప్రాంతంలో ఉంది?

1) రేపల్లె 2) పొన్నూరు 3) చేబ్రోలు 4) బాపట్ల

**24.** ఆంధ్రప్రదేశ్‌లో భూపరివేష్ఠిత జిల్లాల సంఖ్య ఎంత?

1) 1 2) 2 3) 3 4) 4

**25.** నాగార్జున ఫెర్టిలైజర్స్ ఎరువుల కర్మాగారం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఉంది?

1) రాజమహేంద్రవరం 2) కాకినాడ 3) విజయవాడ 4) విశాఖపట్నం

**26.** ప్రాథమిక మూలకణాలతో తయారయ్యే 'బయో ఇంక్'ను శాస్త్రవేత్తలు రూపొందించారు. దీన్ని 3డి ప్రింటింగ్‌లో ఉపయోగిస్తారు. దీన్ని తయారుచేసింది ఏ దేశస్థులు?

1) భారత్ 2) ఇంగ్లండ్ 3) ఆస్ట్రేలియా 4) డెన్మార్క్

**27.** దీపావళి బాణాసంచాలో ఆకుపచ్చ రంగు వెలుగులు రావడానికి కారణమయ్యే రసాయనం-

1) సోడియం 2) అల్యూమినియం 3) స్ట్రాన్షియం 4) బేరియం

**28.** రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్ నీతు అంబానీ 2016, జూన్‌లో అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీలో తొలి భారతీయ మహిళా సభ్యురాలిగా ఎంపికయ్యారు. అయితే ఈ విషయానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

2) 70 సంవత్సరాల వయసు వచ్చే వరకు ఆమె ఈ పదవిలో కొనసాగవచ్చు.

3) 2001 – 14 వరకు IOC సభ్యుడిగా భారత్ తరపున బలదేవ్‌సింగ్ కొనసాగారు.

4) పైవన్నీ సరైనవే

**29.** 2016, జూన్ 1న ప్రపంచంలోనే అత్యంత పొడవైన సొరంగం గోథార్డ్ బేస్ టన్నెల్ (57 కి.మీ.)ను స్విట్జర్లాండ్‌లో ప్రారంభించారు. అయితే ఈ నిర్మాణం ఏ పర్వతాల్లో జరిగింది?

1) యూరల్ 2) ఆల్ఫ్స్ 3) కాకస్ 4) ఆండీస్

**30.** కిందివాటిలో కృత్రిమ వజ్రం తయారుచేసే విధానం?

1) అల్యూమినియంపై రాగి పూత
2) అల్యూమినియంపై బంగారం పూత
3) గ్రాఫైట్‌పై ఇనుము పూత
4) గ్రాఫైట్‌పై అల్యూమినియం పూత

**31.** ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో CSIR (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రిసెర్చ్) ఇటీవల ఎన్నోస్థానంలో నిలిచింది?

1) 11 2) 12 3) 13 4) 14

**32.** కిందివాటిలో ఏ దశాబ్దాన్ని UNO జీవవైవిధ్య దశాబ్దంగా గుర్తించింది?

1) 2001 – 2010 2) 2011 – 2020 3) 1990 – 2000 4) 2015 – 2025

**33.** అనైతిక కార్యకలాపాల నియంత్రణ సంస్థ "కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా" నూతన ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

1) అశోక్ చావ్లా 2) దేవేందర్ కుమార్ సిక్రి 3) ధీరజ్ సాహు 4) అచ్యుతానందన్ రావు

**34.** కిందివాటిలో ఏ వ్యాధి నివారణ పెరిటావాలెంట్ టీకాలో లేదు?

1) డిఫ్తీరియా 2) పెర్టుసిస్ 3) టెటనస్ 4) మిజిల్స్

**35.** మనిషి వీర్యంలో ఎక్కువగా ఉండే చక్కెర-

1) గ్లూకోజ్ 2) ఫ్రక్టోజ్ 3) మాల్టోజ్ 4) సుక్రోజ్

**36.** పాలడైరీలలో రైతులు పశువులకు పాల ఉత్పత్తిని పెంచడానికి ఏ హార్మోన్‌ను ఇంజక్షన్ ఇస్తారు?

1) ప్రొజెస్టిరాన్
2) ఈస్ట్రోజన్
3) టెస్టోస్టిరాన్
4) పాలికిల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్

**37.** కుళ్లిన కూరగాయల మీద కనిపించే సూక్ష్మజీవులు-

1) బ్యాక్టీరియా 2) రైజోపస్ 3) క్లామిడోమోనాస్ 4) అన్నీ

**38.** యూఫోటిక్ మండలంలో నివసించే జంతువు?

1) పచ్చ తాబేలు 2) దీపపు చేప 3) అంగుళ చేప 4) మొసలి

**39.** నేలలో నైట్రోజన్ నిల్వలు పెరిగేందుకు పొలం గట్ల మీద పెంచే మొక్కలు?

1) పార్థీనియం 2) గ్లైరిసిడియా 3) రెడ్యూస్ 4) అన్నీ

**40.** సిగరెట్ పెట్టెల తయారీకి ఉపయోగించే కలప?

1) సెమూల్ 2) హోల్డా 3) సిడార్ 4) చెస్ట్ నట్స్

**41.** 2016, సెప్టెంబరులో ఏ రెండు దేశాలు 2017 సంవత్సరాన్ని 'మైత్రీ సంవత్సరంగా' నిర్వహించుకునేందుకు విదేశాంగ శాఖల మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి?

1) భారత్-ఇరాన్ 2) భారత్-ఆఫ్ఘనిస్థాన్
3) భారత్-వియత్నాం 4) భారత్-థాయిలాండ్

**42.** 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరించిన తర్వాత మొదట ఏర్పడిన జిల్లా?

1) విజయనగరం 2) ప్రకాశం 3) పశ్చిమ గోదావరి 4) కృష్ణా

**43.** ఆంధ్రప్రదేశ్‌తో తక్కువ సరిహద్దు పంచుకునే రాష్ట్రం?

1) ఛత్తీస్‌గఢ్ 2) తమిళనాడు 3) ఒడిశా 4) ఏదీకాదు

**44.** గోదావరి నది ఏ పాయల మధ్య ఉండే ప్రాంతాన్ని కోనసీమ అంటారు?

1) వశిష్ట – వైనతేయ 2) గౌతమి – భరద్వాజ
3) వైనతేయ – ఆత్రేయ 4) గౌతమి – వశిష్ట

**45.** కిందివాటిలో దంత వైద్యంలో ఉపయోగపడేది ఏది?

1) సిల్వర్ ఎమాల్గం 2) సోడియం ఎమాల్గం 3) జింక్ ఎమాల్గం 4) టిన్ ఎమాల్గం

**46.** తొలి మొబైల్ కమ్యూనికేషన్ శాటిలైట్ తియాన్ టాంగో – 1 (టీటీ – 1) ఆధారంగా పనిచేసే తొలి స్మార్ట్‌ఫోన్‌ను ఏ దేశం ఆవిష్కరించింది?

1) జపాన్ 2) చైనా 3) ఉత్తర కొరియా 4) మలేసియా

**47.** తెలంగాణలో ఏ జిల్లాలోని ఆరు మండలాల పరిధిలో చమురు నిక్షేపాలు ఉన్నట్లు ప్రభుత్వరంగ సంస్థ ఓఎన్‌జీసీ గుర్తించింది?

1) మెదక్ 2) ఆదిలాబాద్ 3) మహబూబ్‌నగర్ 4) నల్గొండ

**48.** ఇటీవల స్వచ్ఛ రైల్ మిషన్ ప్రచార కర్తగా రైల్వే శాఖ ఎవరిని ఎంపిక చేసింది?

1) బిందేశ్వర్ పాఠక్ 2) డి. ప్రతాప్ సింగ్ 3) అనిరుద్ధ రాజ్‌పుత్ 4) రణవీర్ సింగ్

**49.** ఆఫ్ఘన్-ఇండియా 'ఫ్రెండ్‌షిప్ డ్యామ్'ను ఏ నదిపై నిర్మించారు?

1) కాబూల్ 2) హెల్మండ్ 3) హరి 4) గోమల్

**50.** 2016, సెప్టెంబరు 21న కేంద్ర కేబినేట్ రైల్వే బడ్జెట్, యూనియన్ బడ్జెట్‌ల విలీనానికి ఆమోదించింది. అయితే ప్రత్యేక రైల్వే బడ్జెట్ ఎప్పుడు ప్రారంభమైంది?

1) 1914 2) 1924 3) 1934 4) 1944

**51.** రాష్ట్రాల్లో ద్వంద్వ పాలనను ప్రవేశపెట్టిన 1919 చట్టాన్ని 'సూర్యుడు లేని ఉదయం లాంటిది' అని అభివర్ణించిన వారెవరు?

1) గాంధీజీ 2) తిలక్ 3) దాదాభాయ్ నౌరోజీ 4) జవహర్‌లాల్ నెహ్రూ

**52.** 1935 నాటి ఆల్ ఇండియా ఫెడరేషన్ ప్రకారం సమాఖ్యలో చేరే చీఫ్ కమిషనర్ ప్రాంతాలు 6 కాగా, రాష్ట్రాలు ఎన్ని?

1) 7 2) 8 3) 10 4) 11

**53.** భారత ప్రభుత్వ చట్టం – 1935కు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ఈ చట్టంలోని ఆర్టికల్స్ 321, షెడ్యూళ్లు 10.
2) ఈ చట్టం 1937, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.
3) ఈ చట్టం ప్రకారం రాష్ట్రాల్లో ద్వంద్వ పాలనను ప్రవేశపెట్టారు.
4) ఈ చట్టం ప్రకారం కేంద్రంలో ద్వంద్వ పాలనను ప్రవేశపెట్టారు.

**54.** భారత ప్రభుత్వం చట్టం – 1935 ని 'ఇది పొట్టి మనుషులు (పిగ్మీలు) కట్టిన అవమానకరమైన గొప్ప కట్టడం (రాక్షస స్తంభం)' అని వ్యాఖ్యానించింది ఎవరు?

1) క్లెమెంట్ అట్లీ 2) విన్‌స్టన్ చర్చిల్ 3) జవహర్‌లాల్ నెహ్రూ 4) గాంధీజీ

**55.** భారత ప్రభుత్వ చట్టం – 1935 ప్రకారం మనదేశంలో సమాఖ్యకు పునాది ఏర్పడగా, దీని ప్రకారం జరిపిన అధికారాల విభజనకు సంబంధించి సరికానిది ఏది?

1) కేంద్ర జాబితా – 59 అంశాలు 2) రాష్ట్ర జాబితా – 54 అంశాలు

3) ఉమ్మడి జాబితా – 36 అంశాలు 4) అవశిష్ట జాబితా – 17 అంశాలు

**56.** ప్రాథమిక విధుల అమలుపై తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేసేందుకు భారత ప్రభుత్వం నియమించిన కమిటీ ఏది?

1) జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిటీ 2) జస్టిస్ జగదీశ్ శరణ్‌వర్మ కమిటీ, 1998

3) సర్దార్ స్వరణ్ సింగ్ కమిటీ 4) జస్టిస్ ఎం.ఎన్. వెంకటాచలయ్య కమిటీ

**57.** ప్రాథమిక విధులకు సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుల్లో కిందివాటిలో సరికానిది ఏది?

1) బిజోయ్ ఇమ్మాన్యుయేల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసు (1986): జాతీయగీతం పాడటం తప్పనిసరి కాదు అని, జాతీయగీతం పాడేలా ఆదేశాలు జారీచేయడం వీలుకాదని ధర్మాసనం పేర్కొంది.

2) ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వర్సెస్ విద్యార్థి యూనియన్ కేసు (2002): ప్రాథమిక విధులు విస్మరించడానికి వీల్లేదని, కానీ వాటిని పాటించాలని ఆదేశించడానికి అవకాశం లేదని పేర్కొంది.

3) రూరల్ లిటిగేషన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తర్‌ప్రదేశ్: ప్రాథమిక విధులు పౌరుడి కనీస బాధ్యత అయినందున ప్రభుత్వాలు వాటిని పాటించే విషయమై చట్టాలను రూపొందించవచ్చని పేర్కొంది.

4) ఎం.సి. మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు: ప్రాథమిక విధుల్లో ఆర్టికల్ 51(ఎ)లోని 'జె' క్లాజులో పేర్కొన్న ఔన్నత్యాన్ని సాధించాలంటే, ఉన్నత ఆశయాలు కలిగి ఉండాలి అని తీర్పునిచ్చింది.

**58.** ప్రాథమిక విధుల అమలుపై సమీక్షించడానికి నియమించిన జస్టిస్ జగదీశ్ శరణ్ వర్మ కమిటీ సిఫార్సుల్లో లేనిది ఏది?

1) అన్ని విద్యాసంస్థల్లో ప్రాథమిక విధులు అనే అంశాన్ని తప్పనిసరిగా పాఠ్యాంశంగా చేర్చాలి.

2) అన్ని విద్యాసంస్థల్లో ఎన్.సి.సి.ని తప్పనిసరిగా ప్రవేశపెట్టాలి.

3) ప్రాథమిక విధుల అమలు కోసం కొన్ని ప్రత్యేకమైన చట్టాలు రూపొందించాలి.

4) పౌరసత్వ విధులను తెలపడానికి స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న అంబుడ్స్‌మన్ వ్యవస్థను ప్రవేశపెట్టాలి.

**59.** కింది ప్రాథమిక విధుల్లో సరికానిది ఏది?

1) ఉమ్మడి సంస్కృతిని పరిరక్షించాలి.

2) ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాలి.

3) చారిత్రక కట్టడాలు, నిర్మాణాలను పరిరక్షించాలి.

4) సోదరభావంతో ఉండి, మహిళలను గౌరవించాలి.

**60.** 'ప్రాథమిక హక్కులనే కాయలు విధులుగా పరిపక్వం చెందినప్పుడు సామాజిక జీవనం సాఫల్యం అవుతుంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?

1) మహాత్మా గాంధీ 2) జవహర్‌లాల్ నెహ్రూ 3) సి. రాజగోపాలాచారి 4) జస్టిస్ సర్కారియా

**61.** సుప్రీంకోర్టులోని న్యాయమూర్తులను పెంచేందుకు అధికారం ఎవరికి ఉంది?

1) భారత రాష్ట్రపతి 2) పార్లమెంట్

3) సుప్రీంకోర్టు న్యాయమూర్తి 4) మానవ హక్కుల కమిషన్

www.eenadupratibha.net

**62.** గుజరాత్‌లో నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఆమోదించిన GUJCOCA (గుజరాత్ కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్) బిల్లును రాష్ట్రపతికి రిజర్వు చేసిన గుజరాత్ గవర్నరు ఎవరు?

1) కమలా బేనీవాల్ 2) ఆర్.డి. భండారీ 3) కె.సి. అబ్రహం 4) థాను పిళ్లై

**63.** 94వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం కింద పేర్కొన్న ఏ రాష్ట్ర మంత్రిమండలిలో తప్పనిసరిగా ఎస్టీ సాంఘిక సంక్షేమశాఖా మంత్రి ఉండాల్సిన అవసరంలేదు?

1) మధ్యప్రదేశ్ 2) ఛత్తీస్‌గఢ్ 3) ఉత్తరాఖండ్ 4) ఒడిశా

**64.** భారత రాజ్యాంగం ప్రకారం కిందివాటిలో అత్యధిక హోదా ఉన్న మంత్రులు ఎవరు?

1) డిప్యూటీ మంత్రులు 2) కేబినెట్ మంత్రులు 3) సహాయ మంత్రులు 4) అందరూ సమానులే

**65.** శాసనసభ సభ్యులు కాని వ్యక్తులను రాష్ట్రాల్లో సాధారణ మంత్రులుగా కాకుండా, ముఖ్యమంత్రులుగా కూడా నియమించవచ్చని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొంది?

1) టి.ఎన్. సింగ్ వర్సెస్ హెచ్.ఎస్. వర్మ 2) రామానంద్ వర్సెస్ పంజాబ్

3) పవన్ కుమార్ దామ్లింగ్ వర్సెస్ సిక్కిం 4) ప్రపుల్ల కుమార్ మహంతి వర్సెస్ అసోం

**66.** గ్రామ న్యాయాలను ఏర్పాటు చేయాలని 1986లో ఎవరు సిఫార్సు చేశారు?

1) డి.కె. దేశాయ్ 2) ఆర్.సి. మెహతా 3) జె.ఎస్. వర్మ 4) ఎస్. ఆనంద్

**67.** మనదేశంలో గ్రామ న్యాయాల చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2009, ఏప్రిల్ 14 2) 2009, అక్టోబరు 2 3) 2010, ఏప్రిల్ 14 4) 2010, అక్టోబరు 2

**68.** 11వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు మనదేశంలో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 2000 2) 2006 3) 2008 4) 2009

**69.** కుటుంబ సంబంధ వివాదాల తక్షణ పరిష్కారం కోసం మనదేశంలో 'ఫ్యామిలీ కోర్టు'లను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1980 2) 1982 3) 1984 4) 1986

**70.** మాజీ క్రికెటర్ దల్వీర్ సింగ్ కేసులో ఏ ఫ్యామిలీ కోర్టు 2014లో భార్యనే భర్తకు భరణం చెల్లించాలని అరుదైన తీర్పును ఇచ్చింది?

1) లూథియానా ఫ్యామిలీ కోర్టు 2) గాంధీనగర్ ఫ్యామిలీ కోర్టు

3) జోథ్‌పూర్ ఫ్యామిలీ కోర్టు 4) త్రివేండ్రం ఫ్యామిలీ కోర్టు

**71.** మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో కో ఆప్షన్ ఎవరికి మాత్రమే పరిమితమైంది?

1) అల్ప సంఖ్యాక వర్గాలకే పరిమితం

2) గిరిజనులకు మాత్రమే పరిమితం

3) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు మాత్రమే

4) వెనుకబడిన వర్గాల వారికి సంబంధించింది

**72.** సింగిల్ విండో పద్ధతి లక్ష్యం ఏది?

1) పరపతి కోసం వివిధ మార్గాలను నెలకొల్పడం.

2) అన్ని సేవలను ఒకే మార్గం ద్వారా అందించడం.

3) ప్రస్తుత పరపతి సంఘాలను రద్దు చేయడం.

4) సహకార పద్ధతిని వికేంద్రీకరించడం.

**73.** పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన వివాదాలను విచారించే అధికారం ఎవరికి ఉంది?

1) జిల్లాపరిషత్ అధ్యక్షుడు
2) జిల్లా మున్సిఫ్
3) జిల్లా పంచాయతీ అధికారి
4) స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్

**74.** కిందివారిలో ఎవరికి గ్రామసభలో సభ్యత్వం ఉంటుంది?

1) పంచాయతీకి ఎన్నికైన సభ్యులందరికీ ఉంటుంది.
2) కేవలం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీకి మాత్రమే ఉంటుంది.
3) గ్రామ ఓటర్ లిస్ట్‌లో ఎన్నికైన వారందరికీ.
4) గ్రామంలో కనీసం 25 ఏళ్లు నిండిన వారందరికీ.

**75.** జిల్లా పరిషత్‌కు కళ్లు, చెవులుగా వ్యవహరించే 'స్థాయీ సంఘాలకు' ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1) జిల్లా కలెక్టరు
2) జిల్లా చీఫ్ కార్యనిర్వహణాధికారి
3) జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు
4) జిల్లాపరిషత్ ఛైర్మన్

**76.** ప్రధాన ఆర్థిక సంఘాల్లో ఒకటైన పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి ఛైర్మన్‌గా ఎవరిని లోక్‌సభ సభాపతి సుమిత్రా మహాజన్ ఇటీవల నియమించారు?

1) కె.వి. థామస్
2) మథోక్
3) కిషోర్ బియాని
4) ముద్యా ఫ్లేమింగ్

**77.** పార్లమెంటు సభ్యుడు లేదా శాసనసభ సభ్యులు రాష్ట్రపతిగా ఎన్నికైతే-

1) పోటీచేసే ముందు తన పదవికి రాజీనామా చేయాలి.
2) అతడు ఎన్నికైన వెంటనే తన స్థానాన్ని ఖాళీ చేయించాలి.
3) అతడు ఎన్నికైన తర్వాత 6 నెలల్లో తన స్థానాన్ని ఖాళీ చేయాలి.
4) పార్లమెంటు సభ్యులు పోటీ చేయవచ్చు కానీ శాసన సభ్యులు పోటీ చేయడానికి వీల్లేదు.

**78.** ప్రస్తుత పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్న పి. వేణుగోపాల్ ఏ పార్టీకి చెందినవారు?

1) బీజేపీ
2) కాంగ్రెస్
3) అన్నాడీఎంకే
4) టీడీపీ

**79.** ఏదైనా ఒక బిల్లును పార్లమెంటు ఆమోదించి, దాన్ని రాష్ట్రపతికి పంపగా ఆయన ఆ బిల్లును పునర్ పరిశీలనకు తిరిగి పంపితే పార్లమెంట్ దాన్ని పరిశీలించి మళ్లీ రాష్ట్రపతి ఆమోదానికి పంపితే ఆ సందర్భంలో?

1) రాష్ట్రపతి తప్పకుండా దానిపై సంతకం చేయాలి.
2) పార్లమెంట్‌కు పునర్ పరిశీలించమని రెండోసారి పంపాలి.
3) ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి.
4) బిల్లులో లోపాలున్నాయి అని సుప్రీంకోర్టుకు పంపొచ్చు.

**80.** కిందివాటిలో ఏ సంవత్సరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో హంగ్ పార్లమెంట్ ఏర్పడలేదు?

1) 1971
2) 1996
3) 1999
4) 2004

**81.** రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రి పదవీకాలం ఎన్నేళ్లు?

1) 5 సంవత్సరాలు
2) 6 సంవత్సరాలు
3) గవర్నరు అభీష్టం మేరకు
4) రాష్ట్రపతి అభీష్టం మేరకు

www.eenadupratibha.net

**82.** రాష్ట్ర శాసనసభకు పోటీచేసే అభ్యర్థికి ఉండాల్సిన అర్హతలు?

1) భారత పౌరుడై ఉండాలి.

2) 25 సంవత్సరాలు నిండి ఉండాలి.

3) పార్లమెంట్ చట్టం ద్వారా నిర్ణయించే ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

4) పైవన్నీ

**83.** విధాన పరిషత్‌కు సంబంధించి కిందివాటిలో సరైంది-

1) మొత్తం సభ్యుల్లో $\frac{1}{3}$ వ వంతు సంస్థల సభ్యుల ఎన్నుకుంటారు.

2) మొత్తం సభ్యుల్లో $\frac{1}{2}$ వ వంతు స్థానిక పట్టభద్రులు ఎన్నుకుంటారు.

3) మొత్తం సభ్యుల్లో $\frac{1}{12}$ వ వంతు స్థానిక ఉపాధ్యాయులు ఎన్నుకుంటారు.

4) పైవన్నీ

**84.** గవర్నరు ఏ నింబంధన ప్రకారం ఆర్డినెన్స్ జారీ చేస్తారు?

1) 213 2) 216 3) 352 4) 256

**85.** రాష్ట్రంలో ఆర్థిక బిల్లును ఎక్కడ ప్రవేశపెట్టాలి?

1) విధాన సభ 2) విధాన పరిషత్ 3) రెండింటిలోనూ 4) ఏదీకాదు

**86.** కిందివాటిలో భారత రాజ్యాంగంలో సమాఖ్య లక్షణం కానిది-

ఎ) భారత రాజ్యాంగం ఉత్కృష్టమైంది బి) అఖిల భారత సర్వీసులు

సి) ఏక పౌరసత్వం డి) స్వతంత్ర్య న్యాయవ్యవస్థ

ఇ) ద్విసభా విధానం ఎఫ్) ఏకీకృత న్యాయవ్యవస్థ

1) ఎ, ఇ, ఎఫ్ 2) బి, సి, ఎఫ్ 3) బి, సి, డి 4) ఎ, డి, ఇ

**87.** భారత సమాఖ్యను ఏకకేంద్ర రాజ్యంలో కేంద్రీకృతంగా ఉన్న సమాఖ్య అని అన్నది ఎవరు?

1) బి.ఆర్. అంబేద్కర్ 2) కె.సి. వేర్

3) ఐవర్ జెన్నింగ్స్ 3) గ్రాన్‌విల్లే ఆస్టిన్

**88.** భారత రాజ్యాంగంలో సమైఖ్య లక్షణం కానిది-

ఎ) సమష్టి బాధ్యత బి) దృఢ రాజ్యాంగం

సి) గవర్నరు పదవి డి) CAG కార్యాలయం

ఇ) ద్విసభా విధానం

1) ఎ, సి, ఇ 2) బి, డి 3) సి, ఇ 4) బి, ఇ

**89.** భారతదేశ సమాఖ్యను కింది ఏ శక్తులు ద్వారా ఏర్పాటు చేశారు?

ఎ) కేంద్రీకృత శక్తుల ద్వారా బి) వికేంద్రీకృత శక్తుల ద్వారా

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ లేదా బి

**90.** కిందివాటిలో శాశ్వత లక్షణాలు ఉన్నదేది?

ఎ) సమాఖ్య బి) యూనియన్

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ లేదా బి

**91.** 1996, మే నాటికి ఎన్ని రాష్ట్రాలు సంయుక్త అటవీ నిర్వహణ చర్యలు చేపట్టాయి?

1) 16 2) 18 3) 21 4) 26

**92.** మేఘాలయాలోని ఆదివాసి స్వయంప్రతిపత్తి జిల్లా కానిది-

1) ఖాసీ హిల్స్ జిల్లా 2) జైంతియా హిల్స్ జిల్లా

3) మేఘా హిల్స్ జిల్లా 4) గారో హిల్స్ జిల్లా

**93.** PTGల ప్రగతి కోసం కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ "Conservation Cum Development" (CCD) అనే పథకాన్ని ఏ ప్రణాళికా కాలంలో ప్రవేశపెట్టింది?

1) 9వ 2) 10వ 3) 11వ 4) 12వ

**94.** 1961 నాటి ఎం.ఎస్. చౌదరి కమిటీ సిఫార్సుల్లో లేనిది-

1) వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కమిటీని నియమించారు.

2) అటవీ ప్రాంతానికి 8 కి.మీ. పరిధిలోని గిరిజన, ఇతర వర్గాల వారికి మాత్రమే హక్కులు, రాయితీలు కల్పించాలని ఈ కమిటీ సూచించింది.

3) చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణను కేంద్ర ప్రభుత్వమే స్వయంగా చేపట్టాలి.

4) అటవీ పరిమాణం, స్వభావం ఆధారంగా అందులో పశువులను మేపడానికి అనుమతి ఇవ్వాలి.

**95.** 1971 నాటి రాయ్ బర్మన్ కమిటీ సిఫార్సుల్లో లేనిది ఏది?

1) గతంలో చేసిన అటవీ విధానాల్లో గిరిజన ఆర్థిక వ్యవస్థలను నిర్లక్ష్యం చేయడాన్ని ఈ కమిటీ తప్పుపట్టింది.

2) త్రికోణ అటవీ విధానాన్ని సిఫార్సు చేసింది.

3) చిన్నతరహా అటవీ ఉత్పత్తుల నుంచి వచ్చే ఆదాయంలో $\frac{1}{3}$వ వంతు గిరిజనులకు ఇవ్వాలని సూచించింది

4) గిరిజనుల కోసం కొత్తగా ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది.

**96.** భారత రాష్ట్రపతిపై అభిశంసన తీర్మానానికి సంబంధించి సరికానిది గుర్తించండి.

1) రాష్ట్రపతి భారత రాజ్యాంగాన్ని అతిక్రమించారని పార్లమెంట్‌లో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టడం.

2) సభలోని $\frac{1}{4}$ వ వంతు సభ్యులకు తక్కువ కాకుండా సంతకాలు చేసి తీర్మానించడం.

3) ఈ తీర్మానాన్ని లోక్‌సభ, రాజ్యసభలో ఎక్కడైనా ప్రవేశపెట్టవచ్చు.

4) ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి మొత్తం సభ్యుల్లో $\frac{1}{2}$వ వంతు సభ్యులు తమ సంతకం ద్వారా తీర్మానించాలి.

**97.** మనదేశంలో మొదటిసారిగా సాధారణ ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?

1) 1952 2) 1947 3) 1948 4) 1950

**98.** ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన వ్యక్తికి ఈ పరిస్థితిలో మాత్రమే తన ధరావతు వెనక్కి వస్తుంది?

1) మొత్తం పోలై చెల్లిన ఓట్ల సంఖ్యలో $\frac{1}{2}$వ వంతు ఓట్లు వచ్చినప్పుడు

2) మొత్తం పోలై చెల్లిన ఓట్ల సంఖ్యలో $\frac{1}{4}$వ వంతు ఓట్లు వచ్చినప్పుడు

3) మొత్తం పోలై చెల్లిన ఓట్ల సంఖ్యలో $\frac{2}{3}$వ వంతు ఓట్లు వచ్చినప్పుడు

4) మొత్తం పోలై చెల్లిన ఓట్ల సంఖ్యలో $\frac{1}{6}$వ వంతు ఓట్లు వచ్చినప్పుడు

**99.** భారత రాష్ట్రపతికి చెల్లించే నెలవారి జీత భత్యాలను ఏ నిధి నుంచి ఇస్తారు?

1) భారత ఆగంతుక నిధి 2) భారత సంఘటిత నిధి

3) భారత రక్షణ నిధి 4) భారత రాష్ట్రపతి సంక్షేమ నిధి

**100.** భారత రాష్ట్రపతిగా పోటీచేసే వ్యక్తికి ఉండాల్సిన కనీస వయసు ఎన్ని సంవత్సరాలు?

1) 18 2) 25 3) 35 4) 20

**101.** మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ ఎన్నో ప్రణాళికకు ఉపాధ్యక్షులుగా పనిచేశారు?

1) 11వ 2) 10వ 3) 7వ 4) ఏదీకాదు

**102.** పంచవర్ష ప్రణాళికా ముసాయిదాను ఆమోదించే క్రమం?

1) పార్లమెంటు – కేబినెట్ – జాతీయాభివృద్ధి మండలి

2) కేబినెట్ – నీతి ఆయోగ్ – పార్లమెంట్

3) నీతి ఆయోగ్ – కేబినెట్ – పార్లమెంట్

4) ఆర్థికయోగ్ – నీతి ఆయోగ్ – పార్లమెంట్

**103.** నీతి ఆయోగ్ తొలి సమావేశం ఎప్పుడు జరిగింది?

1) 2015, జనవరి 1, న్యూఢిల్లీ 2) 2015, ఫిబ్రవరి 6, న్యూఢిల్లీ

3) 2015, ఏప్రిల్ 1, ముంబయి 4) 2016, జనవరి 1, న్యూఢిల్లీ

**104.** పారిశ్రామిక రంగంలో అధిక ఫలితాలు సాధించిన ప్రణాళికలు?

1) 2, 6 2) 4, 5 3) 10, 11 4) 3, 7

**105.** 4వ ప్రణాళికలో ఒక లక్ష్యం పీఎల్ – 480, ఈపీఎల్ – 480 దేనికి సంబంధించినవి?

1) ఆహారధాన్యాల దిగుమతి 2) యంత్రాల ఎగుమతి – దిగుమతులు

3) విదేశీ ద్రవ్యరుణ సహాయం 4) అన్నీ

**106.** ప్రస్తుతం పారిశ్రామిక తీర్మానం ప్రకారం పెద్ద పరిశ్రమలపై పెట్టుబడి వ్యయం ఎంత?

1) రూ.100 కోట్లు 2) రూ.10 కోట్లు

3) రూ.200 కోట్లు 4) రూ.100 కోట్ల పైబడి

**107.** ముద్ర పథకం ద్వారా 60% రుణాలు ఏ పథకం ద్వారా అందిస్తున్నారు?

1) శిశు పథకం 2) కిశోర్ పథకం 3) తరుణ్ పథకం 4) అన్నీ

**108.** భారత ప్రభుత్వం 2016 – 17 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో స్టార్టప్ అండ్ స్టాండప్ పథకానికి ఎన్ని నిధులు కేటాయించింది?

1) రూ.1100 కోట్లు 2) రూ.2500 కోట్లు 3) రూ.5,000 కోట్లు 4) రూ.15,000 కోట్లు

**109.** ముద్రా బ్యాంకును ఎవరి కోసం ప్రారంభించారు?

1) నిరుద్యోగులు 2) చిన్న పారిశ్రామికవేత్తలు

3) అన్నిరకాల పారిశ్రామికవేత్తలు 4) విద్యార్థులు

**110.** మేక్ ఇన్ ఇండియా పథకం ముఖ్య ఉద్దేశం?

1) FDIలను పెంచడం 2) నవకల్పనలు చేయడం

3) భారత్‌ను తయారీ కేంద్రంగా చేయడం 4) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం

**111.** WTOలో భారతదేశం సభ్యదేశంగా ఎప్పుడు చేరింది?

1) 1994, జనవరి 1 2) 1994, డిసెంబరు 30

3) 1995, జనవరి 1 4) 1996, జనవరి 1

**112.** ఉరుగ్వే రౌండు అంతిమ చట్టంపై ఎన్నిదేశాలు సంతకం చేయడం ద్వారా ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పాటుకు అవకాశం ఏర్పడింది?

1) 250 2) 150 3) 124 4) 118

**113.** ప్రపంచీకరణకు సంబంధించి కిందివాటిలో సరైంది?

1) కేవలం మార్కెట్‌కు మాత్రమే పరిమితం.

2) ఆలోచనలు, భావాలు పంచుకోవచ్చు.

3) సాంస్కృతిక వ్యాప్తిని నిరోధిస్తుంది.

4) కేవలం మార్కెట్‌కు మాత్రమే పరిమితం, సాంస్కృతిక వ్యాప్తిని నిరోధిస్తుంది.

**114.** ఇప్పటివరకు WTO మంత్రివర్గ సమావేశాలు మొత్తం ఎన్ని జరిగాయి?

1) 10 2) 9 3) 15 4) 22

**115.** ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రస్తుత డైరెక్టరు జనరల్ ఎవరు?

1) రాబర్ట్ అజెవెడా 2) సుపచీ పనిచ్ పకిడీ

3) లీ లియాంగ్ మిన్స్ 4) క్రిస్టియానా లాగార్డే

**116.** జాతీయ భూసంస్కరణల మండలిని ప్రధాని అధ్యక్షతన 2008లో ఏర్పాటు చేశారు. అయితే దీని తొలి సమావేశం ఎప్పుడు జరిగింది?

1) 2008 2) 2009 3) 2010 4) 2013

**117.** తృణ ధాన్యాలుగా వేటిని పేర్కొంటారు?

1) వరి 2) గోధుమ 3) నువ్వులు 4) వరి, గోధుమ

**118.** మనదేశంలో వ్యవసాయాన్ని ఎక్కువగా ఏ పద్ధతిలో సాగు చేస్తున్నారు?

1) కాలువలు 2) బావులు, గొట్టపు బావులు

3) చెరువులు 4) చెక్ డ్యామ్‌లు

**119.** ఇండియాలో మెరుగైన విత్తనాలు రూపొందించడానికి జాతీయ విత్తన కార్పొరేషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1963 2) 1952 3) 1968 4) 1972

**120.** భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) హరియాణా 2) తమిళనాడు 3) న్యూదిల్లీ 4) ఒడిశా

**121.** భారతదేశంలో 2016, మార్చి నాటికి ఎన్ని చౌక ధరల దుకాణాలు ఉన్నాయి?

1) 5.35 లక్షలు 2) 10.28 లక్షలు 3) 22.13 లక్షలు 4) 7 లక్షలు

**122.** ప్రజాపంపిణీ వ్యవస్థలో భాగంగా మనదేశంలో ఎన్ని చౌకధరల దుకాణాలను 'e – pos' విధానంలో అనుసంధానించారు?

1) 8 లక్షలు 2) 91 వేలు 3) 10 లక్షలు 4) 15 లక్షలు

**123.** e – pos అంటే ఏమిటి?

1) ఎలక్ట్రానిక్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ 2) ఇంటర్నెట్ పబ్లిక్ ఆర్డర్

3) ఎలక్ట్రానిక్స్ పాయింట్ ఆఫ్ సేల్ 4) ఎలక్ట్రానిక్ సిస్టమ్ టు పబ్లిక్ హౌస్

**124.** భారతదేశంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ఏ ప్రాంతంలో సమర్థంగా అమలవుతోంది?

1) ఉత్తర భారతం 2) ఈశాన్య భారతం

3) దక్షిణ భారతం 4) మొత్తం భారతదేశం

www.eenadupratibha.net

**125.** అన్నపూర్ణ కార్డుదారులకు నెలకు ఎన్ని కిలోల ఆహారధాన్యాలు PDS ద్వారా సరఫరా చేస్తారు?

1) 35 కిలోలు ఉచితం
2) 10 కిలోలు ఉచితం
3) 15 కిలోలు తగ్గింపు ధరకు
4) 35 కిలోలు సబ్సిడీ ధరకు

**126.** 'Ever Green' విప్లవానికి పిలుపునిచ్చింది?

1) నరేంద్ర మోదీ
2) రాధమోహన్ సింగ్
3) అబ్దుల్ కలాం
4) ఎవరూకాదు

**127.** మనదేశంలో కింది ఏ ప్రక్రియలో వ్యవసాయ యంత్రీకరణ ఎక్కువగా చేపడుతున్నారు?

1) భూమి దున్నడం
2) పంటనూర్చడం
3) మొక్కల సంరక్షణ
4) సాగునీటి పారుదల

**128.** ISOPOM అంటే ఏమిటి?

1) Indian Soil Organization Programme
2) Integrated Scheme of Oil seeds Palm, Pulses, Oil Palm and Maize
3) Integrated Soil health programme
4) Integrated Soil Health and Palm Management

**129.** వ్యవసాయ రంగంలో అపెక్స్ బ్యాంకుగా దేన్ని పేర్కొంటారు?

1) ట్రైపెల్
2) నాబార్డు
3) సెంట్రల్ కోపరేటివ్ బ్యాంకు
4) సిడ్బీ

**130.** వ్యవసాయ రంగానికి పరపతిని అందించే బ్యాంకులు ఏవి?

ఎ) వాణిజ్య
బి) సహకార
సి) గ్రామీణ
డి) నాబార్డు

1) డి
2) బి, సి, డి
3) బి, డి
4) ఎ, బి, సి, డి

**131.** 2011, జనాభా లెక్కల ప్రకారం ఉపాంత కార్మికుల శాతం ఎంత?

1) 24.8
2) 60%
3) 42%
4) 15%

**132.** 2001 తో పోల్చినప్పుడు 2011 ప్రకారం వ్యవసాయ కూలీల శాతం ఎంత పెరిగింది?

1) 9%
2) 8.5%
3) 31.6%
4) 3.5%

**133.** 2001తో పోలిస్తే 2011లో అక్షరాస్యత రేటు ఎంత శాతం పెరిగింది?

1) 12%
2) 5.1%
3) 8.2%
4) 4.8%

**134.** మహిళల అక్షరాస్యత పురుషుల కంటే కింది ఏ రాష్ట్రంలో ఎక్కువగా అభివృద్ధి చెందింది?

1) మిజోరాం
2) ఆంధ్రప్రదేశ్
3) హిమాచల్‌ప్రదేశ్
4) పంజాబ్

**135.** 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో స్త్రీ అక్షరాస్యతా శాతం-

1) 64%
2) 58%
3) 68%
4) 72%

**136.** భారత ప్రభుత్వం ప్రస్తుతం శిశు మరణాల రేటు ఎంతకు తగ్గించాలని నిర్ణయించింది?

1) ప్రతి లక్షకు 15
2) ప్రతి లక్షకు 30
3) ప్రతి వెయ్యికి 30
4) ప్రతి లక్షకు 100

**137.** భారత ప్రభుత్వం కుటుంబ నియంత్రణా కార్యక్రమాన్ని అధికారికంగా ఎప్పుడు చేపట్టింది?

1) 1952
2) 1976
3) 1982
4) 2001

**138.** ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగంలో హెచ్చు శ్రామికులు పనిచేస్తుంటే ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు?

1) వాస్తవ తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుంది

2) జీఎన్‌పీ ఎక్కువగా నమోదవుతుంది

3) తలసరి ఆదాయం అల్పస్థాయిలో ఉంటుంది

4) వ్యయార్హ ఆదాయం ఎక్కువగా ఉంటుంది

**139.** తలసరి ఆదాయానికి, వ్యవసాయ రంగంలో పనిచేసే కార్మికులకు ఏ సంబంధం ఉంటుంది?

1) ప్రత్యక్ష 2) అనులోమాను పాత 3) సాధారణ 4) వ్యతిరేక

**140.** భారతదేశంలో శ్రామికులుగా ఏ వయసువారిని గుర్తిస్తారు?

1) 15 – 60 2) 15 – 45 3) 35 – 45 4) 40 – 60

**141.** CRC (ఛైల్డ్ రైట్స్ కన్వెన్షన్) ప్రకారం విద్యా హక్కు-

1) ఆర్టికల్ – 28 2) ఆర్టికల్ – 21 3) ఆర్టికల్ – 18 4) అన్నీ

**142.** RTE Act – 2009కి సంబంధించిన రాజ్యాంగ సవరణ?

1) 81 2) 82 3) 84 4) 86

**143.** కిందివాటిలో ప్రత్యక్ష పన్ను ఏది?

1) భూమి పన్ను 2) వృత్తి పన్ను 3) కార్పొరేట్ పన్ను 4) అన్నీ

**144.** కార్మికుల సంక్షేమ నిధికి చెల్లించే వార్షికం చందాను ఆంధ్రప్రదేశ్‌లో ఎంతకు పెంచారు?

1) 28 రూపాయలు 2) 30 రూపాయలు 3) 2 రూపాయలు 4) ఏదీకాదు

**145.** మరణించిన కార్మికుడి అంత్యక్రియలకు ఏపీ కార్మిక సంక్షేమ బోర్డు చెల్లించే మొత్తం ఖర్చు ఎంత?

1) రూ.10,000 2) రూ.8,000 3) రూ.7,000 4) రూ.6,000

**146.** రెండో ప్రణాళికలో అత్యధికంగా ఏ రంగానికి కేటాయింపులు చేశారు?

1) వ్యవసాయం 2) పరిశ్రమ రంగం

3) శక్తివనరులు 4) రవాణా, కమ్యూనికేషన్

**147.** ప్రణాళికా మూలధన వనరుల్లో ఉత్తమమైంది-

1) దేశీయ బడ్జెట్ వనరులు 2) విదేశీ సహాయం

3) లోటు ద్రవ్యవిధానం 4) ఏదీకాదు

**148.** ఎక్కువ వార్షిక ఆర్థిక వృద్ధిని నమోదు చేసిన ప్రణాళిక-

1) 5వ 2) 8వ 3) 9వ 4) 10వ

**149.** కిందివాటిలో తక్కువ ఆర్థికవృద్ధిని నమోదు చేసిన పంచవర్ష ప్రణాళిక-

1) 8వ 2) 9వ 3) 10వ 4) 4వ

**150.** భారతదేశంలో కంప్యూటరీకరణ ఆరంభమైన ప్రణాళిక కాలం?

1) 8వ 2) 7వ 3) 9వ 4) 10వ

## సమాధానాలు

1-4; 2-2; 3-3; 4-3; 5-4; 6-4; 7-1; 8-2; 9-3; 10-1; 11-4; 12-2; 13-1; 14-4; 15-2; 16-2; 17-2; 18-3; 19-3; 20-2; 21-3; 22-4; 23-3; 24-1; 25-2; 26-2; 27-4; 28-3; 29-2; 30-3; 31-2; 32-2; 33-2; 34-4; 35-2; 36-2; 37-2; 38-1; 39-2; 40-2; 41-3; 42-2; 43-1; 44-4; 45-1; 46-2; 47-3; 48-1; 49-3; 50-2; 51-2; 52-4; 53-3; 54-2; 55-4; 56-2; 57-4; 58-3; 59-3; 60-1; 61-2; 62-1; 63-3; 64-4; 65-1; 66-1; 67-2; 68-1; 69-3; 70-2; 71-1; 72-2; 73-2; 74-3; 75-4; 76-1; 77-2; 78-3; 79-1; 80-1; 81-3; 82-4; 83-4; 84-1; 85-1; 86-4; 87-3; 88-4; 89-2; 90-1; 91-1; 92-3; 93-3; 94-3; 95-4; 96-4; 97-1; 98-4; 99-2; 100-3; 101-3; 102-2; 103-2; 104-3; 105-1; 106-1; 107-1; 108-1; 109-2; 110-3; 111-3; 112-3; 113-2; 114-1; 115-1; 116-4; 117-4; 118-2; 119-1; 120-3; 121-1; 122-2; 123-3; 124-3; 125-2; 126-1; 127-2; 128-2; 129-2; 130-4; 131-1; 132-4; 133-3; 134-1; 135-1; 136-3; 137-1; 138-3; 139-4; 140-1; 141-1; 142-4; 143-4; 144-1; 145-1; 146-4; 147-1; 148-4; 149-2; 150-2.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞా అకాడెమీకి చెందిన నిపుణులు రూపొందించారు.)**

www.eenadupratibha.net
www.eenadupratibha.net